క్లుప్తంగా

అంకితభావంతో పనిచేయాలి

పిట్టలవానిపాలెం: వలంటీర్లు అంకిత భావంతో పనిచేస్తూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ షేక్ బాజీ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చోడిపాలెం వలంటీర్ తూమాటి బ్యూలారాణికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు లీలా శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ చేబ్రోలు కృపానందం, నరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ వాలి శివారెడ్డి, ఎంపీడీఓ శేషమాంబ తదితరులు పాల్గొన్నారు.

సంగుపాలెం వాసికి డాక్టరేట్



పిట్టలవానిపాలెం: మండలంలోని సంగుపాలెం గ్రామానికి చెందిన అబ్రహాం వెస్లీ సొపాటికి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యా విభాగంలో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఆంధ్ర లూథరన్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్తేర్ సునీలా మాదాసు పర్యవేక్షణలో సెకండరీ స్కూలు విద్యార్థుల్లో విద్యాపరమైన ఒత్తిడి విద్యా సర్దుబాటుపై పరిశోధనలు నిర్వహించి, డాక్టరేట్ అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు డాక్టర్ అబ్రహాం వెస్లీకి శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన శిక్షణ కార్యక్రమం



భట్టిప్రోలు: మండల సమాఖ్య పరిధిలోని యానిమేటర్లు, కార్యనిర్వాహణ సభ్యులకు ఆర్థిక నిర్వహణపై శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలులో ఏపీఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. సంఘాల ఆర్థిక పరమైన సేవలు, ఆడిట్, సమావేశాలు వంటి అంశాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు కర్రా స్వరాజ్యలక్ష్మి, సీసీలు కొలకలూరు రజని, కొండెపాటి సాంబయ్య, దాసరి హనోకు, అకౌంటెంట్ బత్తుల శిరీష పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

డీడీఏ విజయనిర్మల



యాజలి(కర్లపాలెం): పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలని డీడీఏ విజయ నిర్మల అన్నారు. బుధవారం యాజలి గ్రామంలో ఏవో సుమంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన పొలం బడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రైతులతో మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు చేపట్టాలని చెప్పారు. భూసార పరీక్షల ఆధారంగా పైర్లకు ఎరువులు వేయాలని సూచించారు. తెగుళ్లను నివారించుకునేందుకు పొలంలో లింగాకర్షక బుట్టలు, పంగకర్రలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కో–ఆర్డినేటర్ ఓబయ్య, శాస్త్రవేత్త సురేఖ, ఏఈవో భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు గోపీ, రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై దృష్టి సారించాలి



నగరం: వరి సాగులో తెగుళ్ల నివారణపై రైతులు దృష్టి సారించాలని వ్యవసాయాధికారి కె.రమేష్‌బాబు అన్నారు. వైఎస్సార్ పొలం బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధూళిపూడి గ్రామంలోని వరి పంట పొలాలను బుధవారం ఏవో పరిశీలించి, రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏవో మాట్లాడుతూ వరి పంటలో ఆకుచుట్టు పురుగులను గమనించినట్లు పేర్కొన్నారు. వీటి నివారణకు రైతులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హేమామృతం, ఏఈవో శ్రీనివాస్, వీఏఏలు పాల్గొన్నారు.

రక్తదానం అన్ని దానాల్లోకి మిన్న



బాపట్ల: రక్తదానం అన్ని దానాల్లోకి మిన్న అని బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టరు డీడీ స్మిత్ పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డీన్‌మాట్లాడుతూ రక్తదానం వల్ల ఎంతోమందికి ప్రాణదాతలు మారుతారని అన్నారు. శిబిరంలో 24 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ డాక్టరు మహేష్‌బాబు, డాక్టరు జి.రవిబాబు, గణేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టరు కె.కృపావతి, డాక్టరు జాన్‌వెస్లీ పాల్గొన్నారు.

పేదలకు ఉచితంగా ఖరీదైన వైద్యం

- బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి
- జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు విశేష స్పందన



మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పిట్టలవానిపాలెం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి సర్కారు ఇచ్చిన రక్ష అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని గోకరాజునల్లిబోయినవారిపాలెం ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. పైసా ఖర్చు లేకుండా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆశయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మరోసారి అవకాశమిచ్చి జగనన్నను మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే కోన రఘుపతి పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ వినయ్, జనరల్ ఫిజీషియన్‌లు డాక్టర్ లీలా క్రాంత్ కర్మల్, డాక్టర్ మురళీ, డాక్టర్ లోకేష్, ఎంఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ కిన్నెర, ఎంఎస్ ఆఫ్తామాల్జిస్ట్ డాక్టర్ అశ్విత పాల్గొని, మొత్తం 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు ఉచితంగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దబ్బకూటి మాధవరావు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ షేక్‌బాజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

నగరం: మండలంలోని పూడివాడ గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో 411 మందికి వైద్య పరీక్షలు జరపగా వీరిలో 18 మందిని మెరుగైన వైద్య సేవలకు రిఫర్ చేసినట్టు డాక్టర్ తులసి రాజేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సైదా నాయక్, తహసీల్దారు ఎం.శ్రీనివాసరావు, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, డాక్టర్ దుర్గా ప్రసాద్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జాలాది మునియ్య, సర్పంచ్ పాగోలు సుజాత, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ పద్యాల బుల్లియ్య, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరావు, సునీల్ పాల్గొన్నారు.



పూడివాడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నేడు సురక్ష వైద్య శిబిరం

భట్టిప్రోలు: మండలంలోని గొరిగపూడి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరుగుతుందని ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యుల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

నేడు పిట్టువారిపాలెంలో సురక్ష వైద్య శిబిరం

పిట్టలవానిపాలెం: పిట్టువారిపాలెం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వద్యై శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ యేట్ర అశ్వినిరెడ్డి బుధవారం తెలిపారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఈ శిబిరంలో ప్రత్యేక వైద్యనిపుణులు వైద్య సేవలందిస్తారని పేర్కొన్నారు.

కామరాజుగడ్డ నార్త్‌లో వైద్య శిబిరం

రేపల్లె రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మండలంలోని కామరాజుగడ్డ నార్త్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నిర్వహించారు. విశ్వేశ్వరం, మోళ్లగుంట పీహెచ్‌సీ వైద్య బృందం 264 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించింది. అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివపార్వతి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో వృద్ధులను పలకరిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

పేదలకు మెరుగైన వైద్యం

కొల్లూరు: మండలంలోని చిలుమూరులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ మురాల రాంబాబు వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యులు 259 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు, కళ్లజోళ్లు అవసరమైన వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కోట నరేష్, ఎంపీటీసీ అమిరిశెట్టి శ్రీధర్, ఆర్‌ఐ త్రివేణి, ఈఓపీర్డీ రవిబాబు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ కృషి

మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

భట్టిప్రోలు: రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున అన్నారు. బుధవారం భట్టిప్రోలు మార్కెట్ యార్డ్‌లో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మ్యానిఫెస్టోలో పొందుపరచిన వాటిలో సంక్షేమ పథకాలు నూటికి నూరు శాతం అమలయ్యేలా కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే చెప్పినవి, చెప్పనవి కూడా అమలు చేశారన్నారు. రాబోయే కాలంలో సంక్షేమ లబ్ధి అందరికి అందాలంటే సీఎం వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దారా రవికిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభ్కారి, వైస్ సర్పంచ్ బూర్లె రామప్రసాద్, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, మండల జేసీఎస్ కన్వీనర్ గోవర్ధనగిరి చినబుజ్జి, కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, దున్నా తిరుపతిబాబు, దారావత్ కుమారిభాయ్, నీలా సాంబమ్మ, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించాలి

వేమూరు: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి వెళ్లి తెలియజేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. నియోజకవర్గంలోని చుండూరు, వేమూరు, కొల్లూరు, అమర్తలూరు మండలాల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమానఆయన నిర్వహించారు. ఈ నెల 7 నుంచి మండలస్థాయి నాయకులు, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి జగనే ఎందుకు కావాలనే విషయం పూర్తిగా వివరించాలని ఆయన తెలిపారు. ఎంపీపీలు యల్లమాటి మోహన్, జాలాది రూబేను, రాపర్ల నరేంద్ర, జెడ్పీటీసీలు దాట్ల సౌజన్య, సర్పంచ్‌లు వుయ్యూరి అప్పిరెడ్డి, పందిపాటి ఏసు, మండల పార్టీ అధ్యక్షులు బొల్లిముంత ఏడుకొండలు, అన్నపరెడ్డి రఘురామిరెడ్డి, కోగంటి లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వెలగపూడి



వెలగపూడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి, సభ్యులు

బాపట్ల అర్బన్: పట్టణానికి శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యుడు వెలగపూడి సుబ్బారావు అని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి.సి.సాయిబాబు అన్నారు. వెలగపూడి సుబ్బారావు వర్ధంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని చంద్రకళ పార్కు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ ప్రథమ మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధికి కృషి చేశారన్నారు. న్యాయవాదిగా, వితరణశీలిగా పేరుగడించారన్నారు. సరస్వతి స్మారక పాఠశాల, అర్బన్ బ్యాంక్, ఏవీవీ ఉన్నత పాఠశాల, రోటరీ క్లబ్ వంటి పలు సంస్థలకు వ్యవస్థాపకులుగా విశిష్ట సేవలందించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఫోరం సభ్యులు ఏవీవీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఉమామహేశ్వర రావు, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

200 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు భాస్కర్

రేపల్లె: కంటి సమస్యలపై వెంటనే వైద్యులను సంప్రదించి, సరైన చికిత్స పొందాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి.సుధాకరరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలికి చెందిన నేత్ర వైద్యుడు పంచుమర్తి భాస్కర్ బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, పలు సూచనలు చేశారు. చదుకునే సమయంలో వెలుతురు ఉండాలని, మసక బారిన, వెలుతురు సరిగా లేని ప్రదేశాల్లో విద్యాభ్యాసం చేయకూడదని చెప్పారు. టీవీలు, మొబైల్ ఫోన్ల వీక్షణలో జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. 200 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు జవహర్, పద్మావతి, కె.శ్రీనివాసరావు, కోటిలింగేశ్వరరావు, శ్యాంబాబు, అనురాధ, ప్రమోద్, శివరామిరెడ్డి, నాగమ్మ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల అభివృద్ధికి పాటుపడాలి



డ్వాక్రా సంఘాలకు సూచనలిస్తున్న పీడీ అర్జునరావు

కొల్లూరు : డ్వాక్రా సంఘాల అభివృద్ధి చెందడం మండల సమాఖ్య అభివృద్ధి చెందుతుందని డీఆర్‌డీఏ పీడీ బి.అర్జునరావు అన్నారు. బుధవారం కొల్లూరులోని మదర్ థెరీసా మండల సమాఖ్య నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన డ్వాక్రా సంఘాల అభివృద్ధికి తీసుకువాల్సిన చర్యలపై యానిమేటర్లకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ప్రతి డ్వాక్రా సంఘానికి ప్రభుత్వ పథకాల గురించి తెలియజేసి, పేదరికం నుంచి వారు బయటపడే అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామ, మండల సమాఖ్య రికార్డులు సక్రమంగా నిర్వహించడంతోపాటు, రుణం పొందిన డ్వాక్రా సంఘాలు ఉపాధి కార్యక్రమాలు చేపట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాము, మండల సమాఖ్య అధ్యక్షురాలు చొప్పర సరళ, కోశాధికారి సింగం మహాలక్ష్మి పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



విద్యార్థులతో భోజనం చేస్తున్న ఎంఈఓ కెనడీ

కాకుమాను: మెనూ ప్రకారం ప్రతి రోజు విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంఈఓ కె.ఎఫ్.కెనడీ అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని బుధవారం ఎంఈఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి మధ్యాహ్న భోజన పథకంలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు తెలిపారు. పాఠశాలలకు పంపిన మెనూ ప్రకారంగా ప్రతి రోజు విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

ప్రకృతిని రక్షించుకుందాం పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ రాజశేఖర్, రచయిత రాజేంద్రప్రసాద్

ఏఎన్‌యూ: ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో డాక్టర్ తూముచారి రాజేంద్రప్రసాద్ రచించిన ప్రకృతిని రక్షించుకుందాంఅనే పుస్తకాన్ని వీసీ ఆచార్య పి. రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలని సూచించారు. నానాటికీ పెరిగిపోతున్న అధిక ఉష్ణోగ్రతలు, సునామీలు, భూకంపాలు, తుపాన్లు అన్నీ కూడా ప్రకృతి విధ్వంసం వల్లే జరుగుతున్నాయని చెప్పారు. ఇది ప్రపంచం ముందున్న పెను సమస్యని పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వాములై ప్రకృతిని రక్షించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ రాజేంద్రప్రసాద్ సేవల్ని, ప్రకృతి పరిరక్షణకు చేస్తున్న కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గుంటూరు హిందూ కళాశాల తెలుగు ప్రొఫెసర్ ఎల్లాప్రగడ మల్లికార్జునరావు, ఇంగ్లిష్ ప్రొఫెసర్ డాక్టర్ బాలసౌరి, శ్రీనివాసరావు, జై లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

రైతుల సహకారంతోనే సామూహిక ఎలుకల నిర్మూలన



రైతులకు ఎలుకల మందు పంపిణీ చేస్తున్న చైర్మన్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శివపార్వతి

పెదకాకాని: రైతులందరి సహకారంతోనే సామూహిక ఎలుకల నిర్మూలన సాధ్యపడుతుందని మండల మానిటరింగ్ ఆఫీసర్, లాం ఫాం ఏడీఏ ఐ.సునీత అన్నారు. పెదకాకాని మండలంలోని ఉప్పలపాడు, నంబూరు గ్రామాలలో బుధవారం వ్యవసాయ అధికారుల పర్యవేక్షణలో ఎలుకల నివారణకు మందు తయారు చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు వరి పంటలో ఎలుకల బొరియల వద్ద విషపు ఎర 10 గ్రాములు కాగితంలో ప్యాకెట్‌గా కట్టి పెట్టాలన్నారు. 11 రోజుల తరువాత రెండవసారి తిరిగి ఎలుకల మందు పెట్టినట్లయితే ఎలుకలు ఈ దశలో ఉన్న పంటను ఆశించకుండా కాపాడుకోవచ్చన్నారు. నూకలు 96 పాళ్ళు, బ్రోమోడయోలోన్ మందు రెండు శాతం, వేరుశనగనూనె కలిపిన మిశ్రమాన్ని రైతులకు పంపిణీ చేశారు. ఎలుకల మందు కలిపే విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.సంధ్యారాణి, ఉప్పలపాడు ఎంపీటీసీ సభ్యురాలు దంతాల శివపార్వతి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ దంతాల వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్‌వీ శివాజీ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఎలుకల నివారణ మందు పంపిణీ

కాకుమాను: రైతులందరు సామూహికంగా ఎలుకల నివారణ మందును వాడి పూర్తి స్థాయిలో ఎలుకలను నివారించుకుని తమ పంటలను కాపాడుకోవాలని సర్పంచ్ చింతల రాహేలమ్మ అన్నారు. గ్రామాలలో బుధవారం రైతులకు ఉచితంగా ఎలుకల నివారణ మందు(బ్రోమోడయోలిన్)మందును పంపిణీ చేశారు. తెలగాయపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ రాహేలమ్మ రైతులకు మందును పంపిణీ చేశారు.

మత్స్యకారులకు పథకాలపై అవగాహన ఉండాలి



బాపట్ల: మత్స్యకారులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని ఆంధ్రప్రదేశ్ మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ కన్నా మామిడియ్య పేర్కొన్నారు. వైఎస్సార్ మత్స్య సాగుబడి కార్యక్రమం బుధవారం స్థానికంగా నిర్వహించారు. మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు 75శాతం రాయితీపై రుణాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ ప్రెసిడెంట్లు, ఇన్లాండ్ సొసైటీ డైరెక్టర్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసు నమోదు

రేపల్లె రూరల్: అరవపల్లి శ్మశాన వాటికలో యువకుడి హత్యపై బుధవారం కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ నజీర్‌బేగ్ తెలిపారు. పట్టణంలోని 23వ వార్డుకు చెందిన మేకా సాయికుమార్(22), అతని స్నేహితుడు బందెల రాకేష్ అలియాస్ హర్ష మంగళవారం రాత్రి శ్మశాన వాటికలో మద్యం సేవిస్తూ ఉన్నారని ఆయన చెప్పారు. వీరిద్దరికీ ఉన్న పాత కక్షల నేపథ్యంలో హర్ష మద్యం మత్తులో సాయికుమార్ తలపై బీర్ బాటిల్‌తో కొట్టి హతమార్చినట్లు చెప్పారు. మృతుడు సాయికుమార్ తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

గుంటూరు రూరల్: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం నల్లకుంట 12వ లైనుకు చెందిన దొప్పల ప్రసన్నకుమార్(18) తండ్రి సత్యనారాయణ మిర్చియార్డు వద్ద చిన్న దుకాణం నిర్వహిస్తూ ఉంటాడు. ఈ క్రమంలో తెల్లవారుఝామున దుకాణం వద్దకు తన తల్లిని ద్విచక్రవాహనంపై దుకాణం వద్ద వదిలి తిరిగి ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రగాయాల పాలయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అక్రమ మద్యం పట్టివేత



కొల్లూరు : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని ఈపూరులో ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి భారీగా మద్యం కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయిస్తున్నారన్న సమాచారంతో కొల్లూరు ఎస్ఐ జి. రాజ్యలక్ష్మి తన సిబ్బందితో కలసి దాడులు చేశారు. గ్రామానికి చెందిన శివయ్య అనే వ్యక్తి గృహంలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన రూ.12,200లు విలువ చేసే 61 క్వార్టర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. విక్రేతను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరుపర్చనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజల ఆరోగ్య రక్ష.. జగనన్న సురక్ష



కంటి పరీక్షలు చేయించుకుంటున్న కమిషనర్ చేకూరి కీర్తి

గుంటూరు రూరల్: వార్డ్ సచివాలయాల వారీగా అనారోగ్య సమస్యలు ఉన్న ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్షని సద్వినియోగం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు అవగాహన కల్పించాలని నగర మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం 26వ డివిజన్ చౌడవరం గ్రామంలో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణదేవితో కలిసి పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి క్యాంప్ నిర్వహణపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష అనారోగ్య సమస్యలు ఉన్న వారికి గొప్ప అవకాశమన్నారు. ఎంతో ఖరీదైన వైద్యం, మందులు ఉచితంగా క్యాంప్‌లో అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే వార్డ్ సచివాలయం ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికి వెళ్లి సురక్ష క్యాంప్‌పై అవగాహన కల్పించడం, అనారోగ్యంగా ఉన్న వారిని గుర్తించడం జరిగిందన్నారు. క్యాంప్‌లో మహిళలకు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు, సమాచారం కోసం వార్డ్ సచివాలయ కార్యదర్శిని నియమించడం, తాగునీరు, మొబైల్ టాయ్‌లెట్స్ ఏర్పాటు చేశామన్నారు. మందులు ఇచ్చేందుకు కూడా కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. నేరుగా క్యాంప్‌లో స్పాట్ రిజిస్ట్రేషన్ చేసి తగిన వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ఎవరికైనా ఉన్నత వైద్యం అవసరమైతే ప్రభుత్వ లేదా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. క్యాంప్‌లో జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్, గైనకాలజిస్ట్‌తో పాటు ఇద్దరు వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. క్యాంప్ ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగుతుందని, క్యాంప్‌లో డిప్యూటీ కమిషనర్లు, ఎంహెచ్‌ఓ, ప్రజారోగ్య అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఏ సమస్య ఎదురైనా వారిని సంప్రదించవచ్చని పేర్కొన్నారు. అనంతరం క్యాంప్‌లో కళ్ళు పరీక్ష చేయించుకొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సీహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈఈ కొండారెడ్డి, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, అంకిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ శ్యామల బ్రహ్మారెడ్డి, మెడికల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్ కార్పెట్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన



పాత గుంటూరు: రింగ్ రోడ్డులోని శుభమ్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న రెడ్ కార్పెట్ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్‌కు నగర ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని నిర్వాహకులు ఆర్.కె.నాయుడు, శైలజారామ్ తెలిపారు. క్లాతింగ్, జ్యూయలరీ, హోమ్ డెకార్స్‌కు సంబంధించిన 40 స్టాల్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గురువారం రాత్రి 9 గంటల వరకు మాత్రమే ఈ ఎగ్జిబిషన్ ఉంటుందని, ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.